ANDHRA JYOTI, VIJAYAWADA. Regd, No. H 543

ఉదయం ★★★

Telephone: 74343




# ఆంధ్రజ్యోతి

ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు

త్వరలో వెలువడుతున్నది
జ్యోత్స్న సచిత్ర మాస పత్రిక
ప్రతి పట్టణంలోనూ ఏజంట్లు కావలెను
వివరాలకు : 17, జర్నలిస్టు కాలనీ, బంజారా హిల్స్, హైదరాబాద్ — 34.

123364

సంపుటి 12 : సంచిక 317 | విజయవాడ, మే 20, 1972 శనివారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

# రాష్ట్ర కాంగ్రెస్‌లో సస్పెన్షన్ల నిలిపివేతకు నిర్ణయం?

## పార్టీలో సమైక్యతకోసం అధిష్ఠానవర్గం పెక్కు చర్యలు తీసుకునే అవకాశం

## ఢిల్లీ ఎ.ఐ.సి.సి.లో పాల్గొనడానికి బహిష్కృతులకు ఆహ్వానాలు పంపాలని కొత్త ప్రెసిడెంట్ యోచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 19—

"పాతనుమరచి, శిక్షణవర్య అనేఆయుధాన్ని పాతిపెట్టండి" అన్న ధోరణి ఇక్కడి కాంగ్రెస్ నాయకులలో క్రమంగా పెరుగుతున్నది. ఎ.ఐ.సి.సి. కొత్తఅధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ, పార్టీనుంచి నాయకుల "తొలగింపుల" కన్నా ఐక్యత గురించి ఎక్కువగా నొక్కిచెబుతున్నారని తెలియవచ్చింది.

కొంది వారాంక్రితం దాపించినట్లుగా నేటి కాంగ్రెసు అధిష్ఠానవర్గం వైఖరి లేదన్న అభిప్రాయాన్ను మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇచ్చారు. శ్రీ రెడ్డి రెండు రోజుల క్రితమే ఢిల్లీనుంచి తిరిగి ఇక్కడికి చేరుకున్నారు.

పార్టీలో "తప్పులు" చేసినవారిపట్ల తాము ఉదాసీనంగా వున్నట్లు అభిప్రాయం కల్గుతుంది— జాగ్రత్తపడుతూనే కాంగ్రెసు అధిష్ఠానవర్గం రాష్ట్ర పార్టీలో "సమైక్య వార్టీ" నిర్మాణానికి పెక్కు చర్యలు తీసుకోవాలని ఆశపడుతోన్నట్లు శ్రీ రెడ్డి అభిప్రాయం వెలిబుచ్చారు.

ఇంతకూ రాష్ట్ర పార్టీలో తప్పులుచేసిన అ "పాపులె"వరన్నది పెద్ద సమస్యగా వుంది. ప్రత్యక్ష సమాధానం లభించడం లేదు. "అరోపణ" అంటగట్టి, "పాపులు" వలసినవారని ఎక్కువమంది అధిష్ఠానవర్గానికి దిక్కు పట్టితనే వ్యక్తంచెయ్యలేదు.

### సస్పెన్షన్ల నిలుపుదల

ప్రస్తుతానికి మాత్రం కాంగ్రెస్ కొత్త ప్రెసిడెంటు శ్రీ శర్మ, ఇటీవల రాష్ట్రంలో పార్టీలో జరిగిన సస్పెన్షన్లను నిలుపుచేయాలని నిర్ణయించినట్లు, ఢిల్లీలో జరుగుతున్న ఎ.ఐ.సి.సి. సమావేశంలో పాల్గొనవలసిందిగా సస్పెండ్ అయిన ఎ.ఐ.సి.సి. సభ్యులందరికీ ఆహ్వానాలు పంపాలని కూడా నిర్ణయించినట్లు తెలియవచ్చింది.

రాష్ట్ర కాంగ్రెసుకమిటీకి జరుగనున్న ద్వైవార్షిక ఎన్నికలలో పార్టీలో విద్రోహం జరగకుండా అవసరమైన చర్యలన్నింటిని శ్రీ శర్మ తీసుకొన్నట్లు తెలుస్తున్నది.

పార్టీనుంచి ఎ.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ సస్పెండ్ చేసినవారిలో ఒకడు, ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అయిన శ్రీ విజయభాస్కరరెడ్డి త్వరలోనే ఢిల్లీ వెళ్ళి రాష్ట్రంలో సస్పెన్షన్ల గురించి డాక్టర్ శర్మతోను, ఇతర అధిష్ఠానవర్గం సభ్యులతోను చర్చలు జరుపనున్నట్లు తెలుస్తున్నది.

గతంలో ఢిల్లీ వెళ్ళినప్పుడు శ్రీ విజయభాస్కరరెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ అహ్మదర్ పటేల్‌ను కలుసుకొని, రాష్ట్రంలో పరిణామాల గురించి వివరంగా తెలిపారు.

### 21న శ్రీ శర్మ తిరుపతియాత్ర

ఈ నెల 21న శ్రీ శంకర్ దయాళ్ శర్మ తిరుపతి వందర్శింపనున్నారు.

## "ఆరోపణల విచారణకు కేంద్రం కమిటీ"

### తాను కోరినట్టు పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 19—

నేటి పొయుంత్రం ఢిల్లీనుంచి ఇక్కడికి చేరుకున్న పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ పత్రికలవారితో మాట్లాడుతూ, రాష్ట్ర కాంగ్రెస్‌లో జరిగిన సస్పెన్షన్లను నిలిపివేసే అధికారం కాంగ్రెస్ ప్రెసిడెంటుకు వున్నదని, అందువల్ల తాను ఆ పని చేయనున్నట్లు అన్నారు.

సస్పెండ్ అయిన కాంగ్రెసు నాయకులు తమపై విధించిన రద్దుకావాలని కొత్త కాంగ్రెసు ప్రెసిడెంట్ శ్రీ శంకర్ దయాళ్ శర్మకు విజ్ఞప్తి చేసుకొన్నారని శ్రీ ఇస్మాయిల్ పేర్కొన్నారు.

ఇది ఇలా వుండగా శ్రీ తిమ్మారెడ్డితో సహా 10 మంది కాంగ్రెసు అగ్రనాయకులపై పార్టీ వ్యతిరేకతర్యలో పాల్గొన్నారని వచ్చిన ఆరోపణలు విచారించేందుకు శ్రీ శత్రుఘ్న అలీఅహ్మద్ అధ్యక్షతన కమిటీ చర్యల సంఘం ఏర్పాటుచేయాలని తాను కోరినట్లు శ్రీ ఇస్మాయిల్ చెప్పారు.

అసెంబ్లీ సమావేశం వున్న రోజులలో ఈ కమిటీ హైదరాబాద్ రాగలదని, అప్పుడు విచారణకు పూర్తి అవకాశాలు వుండగలవని శ్రీ ఇస్మాయిల్ అన్నారు.

ఈ ఆరోపణలు విరూపించేందుకు తాను సమాచారంతో సిద్ధంగా వున్నట్లు ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి పరిశీలన కోసం ఎదురుగుడు మంత్రులపై వ్యక్తిగత చర్యల గురించిన కేసులను విచారించాలనికి కూడా ఆయన అన్నారు. తాను ప్రతివారిని సమంగానే చూస్తానని, వ్యక్తులతో తనకు నిమిత్తం లేదని ఆయన అన్నారు.

మంత్రుల పాలి వ్యక్తిగత కార్యకలాపాల గురించి ముఖ్యమంత్రి ఎ.ఐ.సి.సి. పెద్దలు తీసుకొనే నిర్ణయానికి వుంటుందని అన్నారు.

పోతే కాగల సమస్యలు, సి.పి.సి. సభ్యులు తదితరులు పాల్గొన్న వ్యక్తిగత చర్యలగురించి విచారించేందుకు ప్రదేశ్ స్థాయి త్వరలోనే తాను కొక కమిటీని నియమించనున్నానని అన్నారు.

## సమస్త సౌకర్యాలతో పేదలకు ఇళ్లస్థలాలు

### 40 కోట్లు వ్యయంకాగల పథకాన్ని రూపొందించినట్లు రాష్ట్ర మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి) హైదరాబాద్, మే 19—

రాష్ట్రంలో పేదలకు అన్ని సౌకర్యాలతోకూడిన ఇళ్ళస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం 40 కోట్ల రూపాయల వ్యయంకాగల ఒక పథకాన్ని రూపొందించినట్లు గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

ఈ పథకంక్రింద రోడ్డు, మంచినీరు, విద్యుత్తు కి. ద్రైనేజి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకానికి సదుపాయాలను రూపొందించవలసిందిగా అధికారులను ఆదేశించినట్లు మంత్రి చెప్పారు.

### ప్రభుత్వోద్యోగులకు గృహాలు

నగరంలో ప్రభుత్వోద్యోగులకు గృహాలు ఇవ్వాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇది కొత్త పథకమని, ఆ పథకం ప్రకారం ఉద్యోగి ఇంటి అద్దెలో కొంతభాగాన్ని చెల్లించడంద్వారా గృహాన్ని సమకూర్చుకొనవచ్చునని ఆయన అన్నారు.

ఈ పథకాన్ని నగరంలోని సిండికేట్ బ్యాంకు రూపొందిస్తున్నదని ఆయన చెప్పారు. ఈ పథకం క్రింద తక్కువ ధరకు పొందుతున్న ఉద్యోగి తన ఇంటి అద్దెభత్యాన్ని బ్యాంకులో డిపాజిట్ చేయడానికి అవకాశం కలిగించవలసి వుంటుందని ఆయన అన్నారు. ఆ ఉద్యోగి అయిదు సంవత్సరాల తరువాత ఇలను సంపాదించుకొనగలరని ఆయన అన్నారు.

బ్యాంకు లోనాన్ని ఇంటిఅద్దె ఆదాయాన్ని ద్వారా తిరిగి చెల్లించవలసి వుంటుంది. ఈ పథకంక్రింద తక్కువధరకు తెచ్చుకుంటున్న ఉద్యోగులందరూ గృహ వసతి పాయాలను పొందవచ్చునని శ్రీ లక్ష్మణదాస్ అన్నారు.

### శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో గృహ నిర్మాణం

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో తాటాకు కప్పులుగల ఇళ్ళస్థానంలో అగ్నిప్రమాదాలకు గురికాని కప్పులువేసే పథకం ఒకటి తలదని, అందుకు 20 కోట్లు అవుతుందని శ్రీ లక్ష్మణదాస్ తెలియజేశారు.

ఇందుకు కేంద్ర ప్రభుత్వం సహాయపడ వలసిందని కూడా ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఈ పథకం పరిశీలనకు ఈ నెలాఖరులో కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ బి. కె. గుప్తాజీ ఇక్కడకు వస్తున్నారని ఆయన తెలియజేశారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక కంపెనీ అగ్నిప్రమాదానికి గురికాని ఇంటి కప్పులను తయారు చేస్తున్నదని మంత్రి అన్నారు.

గృహ నిర్మాణ సంస్థ కార్యకలాపాలను రాష్ట్రంలో అన్ని జిల్లాలకు విస్తరింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ లక్ష్మణదాస్ వెల్లడించారు. ఇందుకోసం జిల్లాకు అయిదు లక్షల చొప్పున కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు.

జిల్లాలో గృహసమస్యలను పరిశీలించడానికి ప్రతి జిల్లాలోను "యూత్ హౌసింగ్ సంస్థను" ఏర్పాటుచేయగలమని, ఈ సంస్థకు కలెక్టర్ అధ్యక్షుడుగా వుంటారని శ్రీ లక్ష్మణదాస్ వెల్లడించారు.

## 673 బస్తాల ఆహార ధాన్యాలు స్వాధీనం

### రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ విజిలెన్స్ సెల్ అధికారుల చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 19—

అంతర్రాష్ట్ర, అంతర్ సమితుల సరిహద్దులవద్ద రెండు నాలనుంచి, మూడు లారీలనుంచి, ఇతర వాహనాల నుంచి రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ సిఐడి శాఖాధికారులు 673 బస్తాల ఆహార ధాన్యాలు స్వాధీనం చేసుకొన్నారు. 30 మంది దొంగ రవాణాదారులను అరెస్టు చేశారు.

బోలు మామిడిపెంచెల (విజిలెన్స్) శ్రీ, జి. గుడిసాతరావు నేడిక్కడ విలేకరులకు తెలియజేశారు గత వారం రోజులుగా ఏ స్వతంత్రంగా దాడులు జరిపినట్లు ఆంధ్రప్రదేశ్ నుంచి నిత్యావ్యం. ధాన్యం దొంగ రవాణా జరగకుండా అరికట్టడానికి పెట్రోలింగ్ కార్యక్రమంలో ఇది జరిగిందని ఆయన చెప్పారు.

వరసాపురం సమీపాన వున్న బ్రిడ్జికాలువ వద్ద 285 బస్తాల ధాన్యాన్ని తూర్పు గోదావరి జిల్లానుంచి దొంగరవాణా చేస్తున్న రెండు వరసలను విన్న పట్టుకొన్నట్లు అయిన చెప్పారు

అనంతపురం జిల్లాలో వారం దినములలో మూడు లారీలను ఆపి, వాటినుంచి 35 బస్తాల ఆహార ధాన్యాలను స్వాధీనం చేసుకొన్నారు.

ఒక లారీలో 90 బస్తాల గోధుమలు ఉన్నాయి ఆ లారీ అనంతపురంనుంచి కడప జిల్లాకు వెళుతున్నది.

ఈ గోధుమలు మాజీ క్షత్రియ సమితి వారి శ్రీ పెద్దిరెడ్డిగుంటలనుంచి తరలిస్తున్నారు. ఆ మాజీ క్షత్రియ సమితివారికి కేంద్ర ఆహార గోదాముల సంస్థ పెద్ద మొత్తంలో గోధుమలు వస్తులు చేస్తున్నది.

కృష్ణాజిల్లానుంచి గుంటూరు జిల్లాకు 114 బస్తాల ధాన్యం దొంగరవాణా చేస్తున్న 14 ఇండిమ్ దిండిల్లంక వద్ద మరొక దాడిలో అధికారులు పట్టుకొన్నారు.

మహాబూబ్‌నగర్ సరిహద్దులో నిజామాబాద్ జిల్లాలోని జాడిచెర్లి ఘాట్ వద్ద ధాన్యాన్ని రవాణాచేస్తున్న ఆటోరిక్షా గాడిదలను అధికారులు పట్టుకొన్నారు.

## త్వరలోనే కేంద్రనాయకులతో శ్రీ విజయభాస్కరరెడ్డి సమాలోచనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 19—

"పాతనుమరచి, శిక్షణవర్య అనేఆయుధాన్ని పాతిపెట్టండి" అన్న ధోరణి ఇక్కడి కాంగ్రెస్ నాయకులలో క్రమంగా పెరుగుతున్నది. ఎ.ఐ.సి.సి. కొత్తఅధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ, పార్టీనుంచి నాయకుల "తొలగింపుల" కన్నా ఐక్యత గురించి ఎక్కువగా నొక్కిచెబుతున్నారని తెలియవచ్చింది.

కొంది వారాంక్రితం దాపించినట్లుగా నేటి కాంగ్రెసు అధిష్ఠానవర్గం వైఖరి లేదన్న అభిప్రాయాన్ను మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇచ్చారు. శ్రీ రెడ్డి రెండు రోజుల క్రితమే ఢిల్లీనుంచి తిరిగి ఇక్కడికి చేరుకున్నారు.

పార్టీలో "తప్పులు" చేసినవారిపట్ల తాము ఉదాసీనంగా వున్నట్లు అభిప్రాయం కల్గుతుంది— జాగ్రత్తపడుతూనే కాంగ్రెసు అధిష్ఠానవర్గం రాష్ట్ర పార్టీలో "సమైక్య వార్టీ" నిర్మాణానికి పెక్కు చర్యలు తీసుకోవాలని ఆశపడుతోన్నట్లు శ్రీ రెడ్డి అభిప్రాయం వెలిబుచ్చారు.

ఇంతకూ రాష్ట్ర పార్టీలో తప్పులుచేసిన అ "పాపులె"వరన్నది పెద్ద సమస్యగా వుంది. ప్రత్యక్ష సమాధానం లభించడం లేదు. "అరోపణ" అంటగట్టి, "పాపులు" వలసినవారని ఎక్కువమంది అధిష్ఠానవర్గానికి దిక్కు పట్టితనే వ్యక్తంచెయ్యలేదు.

### సస్పెన్షన్ల నిలుపుదల

ప్రస్తుతానికి మాత్రం కాంగ్రెస్ కొత్త ప్రెసిడెంటు శ్రీ శర్మ, ఇటీవల రాష్ట్రంలో పార్టీలో జరిగిన సస్పెన్షన్లను నిలుపుచేయాలని నిర్ణయించినట్లు, ఢిల్లీలో జరుగుతున్న ఎ.ఐ.సి.సి. సమావేశంలో పాల్గొనవలసిందిగా సస్పెండ్ అయిన ఎ.ఐ.సి.సి. సభ్యులందరికీ ఆహ్వానాలు పంపాలని కూడా నిర్ణయించినట్లు తెలియవచ్చింది.

రాష్ట్ర కాంగ్రెసుకమిటీకి జరుగనున్న ద్వైవార్షిక ఎన్నికలలో పార్టీలో విద్రోహం జరగకుండా అవసరమైన చర్యలన్నింటిని శ్రీ శర్మ తీసుకొన్నట్లు తెలుస్తున్నది.

పార్టీనుంచి ఎ.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ సస్పెండ్ చేసినవారిలో ఒకడు, ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అయిన శ్రీ విజయభాస్కరరెడ్డి త్వరలోనే ఢిల్లీ వెళ్ళి రాష్ట్రంలో సస్పెన్షన్ల గురించి డాక్టర్ శర్మతోను, ఇతర అధిష్ఠానవర్గం సభ్యులతోను చర్చలు జరుపనున్నట్లు తెలుస్తున్నది.

గతంలో ఢిల్లీ వెళ్ళినప్పుడు శ్రీ విజయభాస్కరరెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ అహ్మదర్ పటేల్‌ను కలుసుకొని, రాష్ట్రంలో పరిణామాల గురించి వివరంగా తెలిపారు.

### 21న శ్రీ శర్మ తిరుపతియాత్ర

ఈ నెల 21న శ్రీ శంకర్ దయాళ్ శర్మ తిరుపతి వందర్శింపనున్నారు.

## ప్రధాని విదేశ పర్యటన తర్వాతనే ఇండో-పాక్ శిఖరాగ్ర సభ

### విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఆశాభావం

### స్వాతంత్ర్య వార్షికోత్సవ కార్యక్రమంపై కాంగ్రెస్, ప్రతిపక్షాల ఒప్పందం

న్యూఢిల్లీ, మే 19—

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యూరోపియన్ దేశాల పర్యటన తర్వాత ఇండియా-పాకిస్తాన్ శిఖరాగ్ర సమావేశం జరగగలదన్న ఆశాభావాన్ని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ వ్యక్తం చేశారు.

భారత స్వాతంత్ర్యం 25 వ వార్షికోత్సవాలను భక్తి ప్రపత్తులతో సముచితరీతిని జరపడానికి నేడు కాంగ్రెసు, ప్రతిపక్షాల మధ్య ఆంగీకారం కుదిరింది.

వార్షికోత్సవాలలో ప్రతిపక్ష నాయకులకు మర్యాద, ఇస్లామాబాద్‌లో దౌత్య స్థానాలు జరిగిన దుర్ఘటన గురించి వివరిస్తూ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఇట్టి అభిప్రాయాన్ని వెల్లడించారు.

శ్రీమతి గాంధి, ప్రెసిడెంట్ టిటోల మధ్య సమావేశం జరగడానికి ముందు బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించవచ్చునని అనుకొన్నట్లుకూడా శ్రీ సింగ్ తెలియజేశారు.

ప్రతిపక్ష నాయకులు అడిగిన ప్రశ్నలకు శ్రీమతి గాంధి సమాధానమిస్తూ, తాను శ్రీ టిటోను ఒకేఒక లేఖ వ్రాసినట్లు తెలియజేశారు.

[ఆంధ్ర శిఖరాగ్ర సమావేశం జరుగుతున్నప్పుడు జరిపాలని ప్రతిపాదిస్తూ పాకిస్తాన్ ప్రెసిడెంట్ కొత్తగా వ్రాసిన లేఖకు ప్రధాని శ్రీమతి గాంధి తన ప్రత్యుత్తరాన్ని పంపలేదన్నమాట.]

ఆదిలో శ్రీమతి గాంధి శిఖరాగ్ర చర్చలు ఈ నెలలోనే జరగాలని సూచించారు.

### టిటో పశ్చిమ ఆసియా పర్యటనోద్దేశం

ప్రెసిడెంట్ టిటో జరపనున్న పశ్చిమ ఆసియా పర్యటన గురించి వివరిస్తూ, శిఖరాగ్ర సమావేశం జరగడానికి ముందు తన ఇరాన్ని పెంచుకొనడం ఆయన ఉద్దేశ్యమై వుండవచ్చునని శ్రీ స్వర్ణసింగ్ వ్యాఖ్యానించారు.

ప్రెసిడెంట్ టిటో తనకంటె ముందు పరిపాలనా బాధ్యత వహించిన జనరల్

(మిగతా 3 వ పేజీలో)

## భూకమతాల పరిమితి సమస్య

బొంబాయి, మే 19— భూకమతాల పరిమితి సమస్య విషయంలో రాష్ట్రాలకు కొద్దిపాటి విమితం ప్రభుత్వం స్థూలంగా కొన్ని మార్గాలను రూపొందించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నుడివించారు.

భూ పారం విషయంలోను, ఇతర విషయాలలోను రాష్ట్రాల మధ్య తేడా కలదని ఆయన పత్రికల వారితో చెప్పారు.

## గుత్తసంస్థల జాతీయకరణకు లోకసభ తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 19—

దేశంలోని గుత్త పారిశ్రామిక సంస్థలను జాతీయం చేయడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రయివేట్ సభ్యుడు ప్రవేశపెట్టిన బిల్లును నేడు లోకసభలో 78—19 ఓట్ల తేడాతో త్రోసివుచ్చింది.

అంతకుముందు బిల్లును శ్రీ హిరేన్ ముఖర్జీ ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ సందర్భంగా వోట్యంచేసుకుంటూ సరిక్రమాభివృద్ధి మంత్రి శ్రీ శ్రీమయిసుల్ హక్ చౌదరి, కొందిమంది చేతిలో అధికారాలు కేంద్రీకరణ జరుగుతూ విరోధించేందుకు ప్రభుత్వం పెక్కు చర్యలు తీసుకున్నదని చెప్పారు.

ఈ లక్ష్యం సాధించేందుకు జాతీయకరణ ఒక మార్గమని అయితే ప్రభుత్వం ఈ విషయంలో ఒక "సమగ్రమైనవ్యూహం" ఆలోచిస్తున్నదని శ్రీ చౌదరి అన్నారు.

దేశం ఆర్థిక వ్యవస్థ జీవనాడులను గుత్త సంస్థలు నిర్వహిస్తూనున్నవని శ్రీ హిరేన్ ముఖర్జీ అన్నారు.

ఈ గుత్త సంస్థలు జాతీయంకావిదే బోధించిన వినాదాలు, గరీబీ హటావో నినాదం అన్ని గాలి కుమాలుగానే వుండిపోతాయని అన్నారు.

జాతీయకరణ అవసరమని పెక్కుమంది కాంగ్రెస్ సభ్యులు కూడా సూచించారు.

కొంది సంవత్సరాలుగా ఉత్పత్తి పెంచే పేరుతో గుత్తసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం అవకాశం కల్పించినదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ సత్యపాల్ కపూర్ అన్నారు.

భారతీయ గుత్తసంస్థలతోపాటు విదేశీ పెట్టుబడులను కూడా స్వాధీనపరచగోరాలని శ్రీ కైలాస్ (కాం.) సూచించారు.

భారత పారిశ్రామికవేత్తలు ఇతర దేశాలలో పెట్టుబడులు పెట్టడానికి ప్రభుత్వం అనుమతించడంద్వారా భారతీయ పెట్టుబడికి సామ్రాజ్యవాద స్వరూపం వస్తున్నదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జ్యోతిర్మయి అన్నారు.

## మునిసిపల్ ఛైర్మన్ పదవికి ప్రత్యక్ష ఎన్నికలు

### కేంద్ర స్థాయిలో నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 19—

ప్రత్యక్ష ఎన్నికలద్వారా మునిసిపాలిటీల ఛైర్మన్‌లను ఎన్నుకోవాలని అఖిలభారత స్థాయిలో ఒక నిర్ణయం చేసినట్టు నే డిక్కడ తెలియవచ్చింది.

ఛైర్మన్ పదవికి ప్రత్యక్ష ఎన్నికలు జరపడానికి వీలుగా వివిధ రాష్ట్రాలలోని మునిసిపల్ చట్టాలను సవరించవలసి ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో 68 మునిసిపాలిటీలకు సెప్టెంబర్ నెలలో ఎన్నికలు జరపాలని నిర్ణయించారు.

నేటి పొయుంత్రం ఢిల్లీనుంచి ఇక్కడకు తిరిగి వచ్చిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు కమిటీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మునిసిపాలిటీల అధ్యక్షుల పదవికి ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందని చెప్పారు.

దేశంలోని మునిసిపాలిటీల అధ్యక్షులను ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకోవడంవల్ల ప్రజలవల్ల వారు మరింత బాధ్యతకలిగి వుంటారు, ఎక్కువ అధికారాలు కలిగి వుంటారు.

సమీపంలో, జిల్లా పరిషత్తులకు జరగనున్న ప్రత్యక్ష ఎన్నికలు త్వరలో జరుపుతామన్న అభిప్రాయాన్ని శ్రీ ఇస్మాయిల్ వెలిబుచ్చారు. అప్పుడు ఈ విషయం ప్రజలు తమ అభిప్రాయం వెలిబుచ్చడానికి వీలు కలుగుతుందని ఆయన అన్నారు.

### టుటికోరిన్ పడవ మునక

టుటికోరిన్, మే 19— ఇక్కడినుంచి మే ఎనిమిదవ తేదీన దుబాయి దేశానికి వెళ్ళిన ఒక పరకల పడవ తిరిగివస్తూ తుఫానులో చిక్కుకుని మునిగిపోయినట్లు సింహళంలోని ఇండియా హైకమిషనరు తెలియజేశారు. ఈ పడవలో పన్నెండు మంది నావికులు వున్నారు.

ఆంధ్రజ్యోతి
ఆదివారం అనుబంధంలో
21-5-72 ఆదివారం సంచికనుంచి
కొత్త సీరియల్
"పచ్చతోరణం"
[రచన: శ్రీ పురాణం కుమారరాఘవశాస్త్రి]
ప్రచురణ ప్రారంభం

## విజయవాడలో పడగాడ్పులు

### అగ్నిప్రమాదంలో బాలుని మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

విజయవాడ, మే 19— కడచిన రెండు రోజులుగా విజయవాడలో పడగాడ్పులు తీవ్రంగా వున్నాయి.

కడచిన రెండు, మూడు సంవత్సరాలుగా నిప్పులు చెరిగే ఎండలను తలపిస్తూ, విజయవాడ పౌరులు ఉష్ణోగ్రత పెరుగడం, గాలి దుమారం తీవ్రంగా వుండడంతో పిల్లలు నిత్యమనస్యంగా వుంటున్నాయి.

ఎండలు తీవ్రంకావడంతో అగ్నిప్రమాదాలు కూడా నేటినుంచి ప్రారంభమయాయి. నేడు కృష్ణలంకలో అగ్నిప్రమాదం సంభవించింది.

కృష్ణలంకలోని చౌదరిపేటలో జరిగిన అగ్నిప్రమాదంలో మూడు సంవత్సరాల బాలుడు దహనమైపోయాడు. సుమారు పది వేల రూపాయల ఆస్తి నష్టం అయింది. 13 పూరిళ్ళు బుగ్గిరామప్రతి అయ్యాయి 34 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి

పాయుంత్రం ఆరు గంటలకు కూడా వేడిగాలి వీస్తునే వున్నది.

కొండపైన చెట్లు మొలిపించినా, కాలువలలో నీరు వుంచినా విజయవాడలో పడగాడ్పులు, ఉక్కపోతలు అరికట్టి ఎండలు తగ్గు పరిస్తున్నాయి

పాయుంత్రం కాగానే కృష్ణానది తీరానికి వెళ్ళి వేడిగాలి వీస్తున్నది. రాత్రి 9 మీదట కొంగాలి కొద్ది మనస్సుకు ఉపశాంతి కలిగించే తుమ్మెదగాలి రావడం లేదు.

## ఉష్ణోగ్రత

విజయవాడ, మే 19—

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 107.6 పారన్ హైట్ డిగ్రీలు వున్నది

హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రత 100.4 పారన్ హైట్ డిగ్రీలు వున్నది

## కౌన్సిల్‌కు స్థానిక సంస్థలనుంచి కాంగ్రెసు అభ్యర్థులు

### ఎ.ఐ.సి.సి. నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 19— స్థానిక సంస్థల నుంచి రాజ్యసభకు ఎన్నుకోవలసిన 10 స్థానాలలో పోటీచేయడానికి 10 మంది అభ్యర్థులను ఎ.ఐ.సి.సి. నిర్ణయించింది

ఎన్నిక జేరారని చెప్పే అభ్యర్థుల పేర్లు శ్రీ ఆర్. తిరుపతిరావు శ్రీమతి వి. రాజరాజేశ్వరి, శ్రీ ఎం. వి. జ్యాన్ సరావు శ్రీ వై. నారాయణస్వామి, శ్రీ కె. ఇ. మాదన్న, శ్రీ వెంకటరామిరెడ్డి, శ్రీ పి. గురవారెడ్డి, శ్రీ ఎన్. పి. వీరరాఘవులు నాయుడు, శ్రీ బి. ఓబయ్య, శ్రీ ఎ. చెంగారెడ్డి.

నామినేషన్లు దాఖలుచేయడానికి మే 23వ తేదీ ఆఖరు రోజు

ఎ.ఐ.సి.సి. నిర్ణయించిన 10 మంది అభ్యర్థులలోను శ్రీ ఎ. చెంగల్ రెడ్డి ప్రస్తుత సభ్యులు.

1972 మే 20 శనివారం
శ్రీ పరీధావి నామ సంవత్సర విశ్వ వైశాఖ శుద్ధ అష్టమి
అష్టమి: రా॥ 7_13 మఖ: రా॥ 9_30
వర్జ్యం: ఉ॥ 8_20 నుంచి 10_08 వరకు

1972 మే 21 ఆదివారం
శ్రీ పరీధావినామ సంవత్సరం విశ్వ వైశాఖ శుద్ధ నవమి
నవమి: రా॥ 8_36 పూర్వ: రా॥ 11_33
వర్జ్యం: ఉ॥ 6_11 నుంచి 7_55 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

## నిక్సన్ మాస్కో యాత్ర

ప్రెసిడెంట్ నిక్సన్ మాస్కో యాత్ర ప్రపంచ శాంతికి దోహదకరం కానున్నదా? లేక, అది కేవలం ఆయన వ్యక్తిగత ప్రతిష్ఠకు మాత్రమే దోహదకరం కానున్నదా? ఆయన పీకింగ్ యాత్ర అనంతర సంఘటనలను గమనించిన తర్వాత ఇట్టి ప్రశ్న సహజంగానే ఉదయిస్తున్నది.

ఎందరెందరో దేశాధినేతలు అన్యదేశాలలో పర్యటనలు జరుపుతూ వుంటారు. వాటిని గురించి ప్రపంచం పెద్దగా పట్టించుకొనదు. కాని, అమెరికా, రష్యాల విషయం వేరు. అవి అగ్రతమ రాజ్యాలు—"సూపర్ పవర్స్". ప్రపంచ శాంతిని, లేదా ప్రపంచ సంక్షోభాన్ని నిర్ణయించగల శక్తి వాటి చేతిలో వున్నది. అందువల్ల ప్రెసిడెంట్ నిక్సన్ మాస్కో యాత్ర పట్ల ప్రపంచం నేడు ఆసక్తిని కనబరుస్తున్నది.

మరొక తరంపాటు ప్రపంచంలో శాంతిని సుస్థిరంచేయడం తన లక్ష్యమని కొన్ని నెలల కిందట చైనా యాత్ర సందర్భంలో ప్రెసిడెంట్ నిక్సన్ ప్రకటించారు. అయితే, ఆ యాత్ర ముగిసి రెండు మూడు నెలలైనా కాకుండానే, ఆయన శాంతిసాధన చర్యలను కాక యుద్ధ విస్తరణ చర్యలను గైకొనడం జరిగింది. తృతీయ ప్రపంచ యుద్ధం సంభవమేమోనని ఆందోళన కలిగించిన మహోద్రిక్త పరిస్థితిని ఆయన కల్పించారు.

రానున్న సోమవారంనుంచి ఆయన రష్యా పర్యటన ప్రారంభమవుతున్నది. అరు రోజులపాటు ప్రెసిడెంట్ నిక్సన్ రష్యన్ అగ్రనాయకులతో చర్చలు జరపబోతున్నారు. ఈ చర్చల ఫలితం ఏ విధంగా వుండబోతున్నది? ప్రపంచ శాంతి దృష్ట్యా ఆశాజనకంగా వుండబోతున్నదా?

అనుకున్న ప్రకారం ప్రెసిడెంట్ నిక్సన్ మాస్కో యాత్ర జరిగిపోనుండడం శుభసూచన. దీనికి ఇది ఇటీవల సందిగ్ధంలో పడింది. ఉత్తర వియత్నాంకు రష్యానుంచి, తక్కిన కమ్యూనిస్టు రాజ్యాలనుంచి ఆయుధ సహాయం అందకుండా చేయడానికి ఉత్తర వియత్నాం రేవులలో అమెరికా మందుగుండు పాతరలను దింపింది. ఇది "నీ చిత్తం వచ్చినట్టు నీవు చేసుకోవచ్చు"నని రష్యాను సవాలు చేయడమే, కయ్యానికి కాలు దువ్వడమే.

ఈ దుందుడుకు చర్య తర్వాత రష్యా కూడా సంయమనం కోల్పోయివుంటే, అమెరికన్ దిగ్బంధాన్ని ఉల్లంఘించడానికి యత్నించి వుంటే ఉభయ దేశాల మధ్య ప్రత్యక్ష యుద్ధం ప్రారంభమై వుండేదే కాని, రష్యా ఎంతో సంయమనంతో, విజ్ఞతతో వ్యవహరించింది. హెచ్చరికతోనే సరిపెట్టింది. అంతేకాదు, ప్రెసిడెంట్ నిక్సన్‌కు తన పూర్వపు ఆహ్వానాన్ని ఉపసంహరించుకొనడమైనా చేయలేదు. ఆయనతో అనుకున్న ప్రకారం చర్చలకే సిద్ధపడింది. ఇది దాని రాజనీతిజ్ఞతకు, దూరదృష్టికి ఇంకొక నిదర్శనం.

ప్రెసిడెంట్ నిక్సన్ క్రెమ్లిన్ నాయకులతో చర్చించనున్న సమస్యలలో ఆయుధోత్పత్తి పోటీ నివారణ ఒకటి. దీనిపై ఉభయుల మధ్య ఒప్పందం కుదరవచ్చునని కూడా కొంత కాలంగా వార్తలు వస్తున్నాయి. కాని, అన్నిటికంటె ముఖ్యసమస్య— తక్షిణ సమస్య— వియత్నాం యుద్ధ తీవ్రతను తగ్గించడం, అక్కడ శాంతిసాధనకు మార్గాన్ని సుగమం చేయడం.

ఇది సానుకూలపడడం అమెరికా, రష్యాల పైభరులపై, ముఖ్యంగా అమెరికా పైభరిపై చాల వరకు ఆధారపడి వున్నది. అప్రియ వార్తలను వెంటవెంటనే గుర్తించడం అమెరికాకు అలవాటు లేని ఏ ని. ఐక్యరాజ్యసమితిలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వ మివ్వక తప్పదన్న యథార్థాన్ని గుర్తించడానికి దానికి ఇరవై ఏళ్ళు పట్టింది. చెప్పిన మొన్న బంగ్లాదేశ్ యథార్థాన్ని గుర్తించడానికి వియత్నాం దానికి ఒకంతట బుద్ధి పుట్టలేదు. ఇదే విధంగా వియత్నాంలో యథార్థ పరిస్థితులను పెక్కేళ్లుగా గుర్తించక పోవడం దాని హ్రస్వ దృష్టికి మరొక నిదర్శనం.

వియత్నాం సమస్యకు రాజకీయంగా తప్ప సైనికంగా పరిష్కారం లేదని, దక్షిణ వియత్నాంలో వియత్నాంగ్ ప్రాబల్యాన్ని అంగీకరించక చేయగలిగిందేమీ లేదని అది ఇప్పటికైనా గుర్తించాలి. ఈ దృష్టితో అది వియత్నాంలో యుద్ధ విస్తరణ చర్యలకు స్వస్తి పలికి, పారిస్‌లో శాంతి చర్చలను పునఃప్రారంభించాలి. ఇందుకు ప్రెసిడెంట్ నిక్సన్ సిద్ధపడిన మేరకే ఆయన మాస్కో యాత్రకు సార్థక్యం.

## తమిళనాడు కాంగ్రెసు మహాసభ

### నేడే డాక్టర్ శర్మచే ప్రారంభోత్సవం

మదురై, మే 19 — తమిళనాడు కాంగ్రెసు రాష్ట్రీయ మహాసభ మే 20 వ తేదీనుంచి ఇక్కడ రెండు రోజులపాటు ఒక విస్తృతమైన ఎ. ఐ. సి. సి. సమావేశం వలె జరగనున్నట్టు ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. వి. స్వామినాథన్ విన్న ప్రకటించాడు.

ఈ మహాసభకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ, కేంద్ర మంత్రులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ మోహన్ కుమారమంగళం శ్రీమతి పరోజినీమహిషి, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్ హాజరు కానున్నట్టు ఆయన చెప్పారు.

ఇక్కడ రేస్‌కోర్సు మైదానంలో దాదాపు రెండు లక్షల మంది ప్రజలు కూర్చొనడానికి వీలైన ఎత్తైన పెండాలును నిర్మించడం పూర్తికావచ్చినట్టు ఆయన తెలిపారు.

# కమ్యూనిస్టు ఉద్యమంలో ఎం.ఎన్. రాయ్ ముఖ్యపాత్ర

ఎం. ఎన్. రాయ్ తెలివిచే గుర్తింపబడిన సామ్రాజ్య వ్యతిరేక విప్లవవాది అని, ప్రతిభాశాలియని, ఈగ్రంథం చదవనంత తక్కువగా రోయినందునే రాయ్ ప్రపంచ విప్లవ నాయకుల విప్లవాత్మక పరిణామంనుంచికాని, జీవితంనుంచికాని ఏమీ నేర్చుకోలేకపోయాడని శ్రీ జి. అధికారి "డాక్యుమెంట్స్ ఆఫ్ ది హిస్టరీ ఆఫ్ ది కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా" అనే గ్రంథం పీఠికలో పేర్కొన్నాడు.

శ్రీ అధికారి పేర్కొన్నట్టు ఈ ప్రపంచ విప్లవ నాయకులెవరు? బ్లాలిన్. అతని తక్షణవారసులే కాదా? రాయ్‌కూడా ట్రాట్స్కీ, బుఖారిన్, థాల్‌హైమర్‌లు కూడా బ్లాలిన్‌నుంచి పాఠాలు నేర్చుకొనవలసినవారు. వందిమాగధులు కానందునే తమ భావాలు, లక్ష్యాల పరిధిలో అవసరమైతే మొత్తం ప్రపంచాన్నే వ్యతిరేకించగల సాహసోపేతులు కనుకనే, వీరు స్టాలిన్‌కు వ్యతిరేకంగా నిలిచారు. పార్టీ పెత్తందారు తమను చెయ్యకపోవడం శ్రీ అధికారి దృష్టిలో అహంకారించడం కాదోలు?

రాయ్ జీవితంనుంచి నేర్చుకోలేదని శ్రీ అధికారి చేసిన విమర్శ మరింత తీవ్రమైంది, ఇది పూర్తిగా అమానవీయ విమర్శ. జీవితంనుంచి నేర్చుకొనడానికే కాక, జీవితానుభవాల దృష్ట్యా తన భావాలను తక్కిదిద్దుకొనడానికి కూడా రాయ్ సర్వదా సిద్ధమైనవాడు. ఈ దృక్పథం వల్లనే ఆయన కమ్యూనిజాన్ని అధిగమించి వెళ్ళగలిగాడు. కమ్యూనిజాన్ని అధిగమించి వెళ్ళడమే రాయ్ పై శ్రీ అధికారి అక్కసుకు మూలం?

ఈ అక్కసు వల్లనే భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడుగా రాయ్ పాత్రను పరోక్షంగా దోషజేసి పారేయ్యాలనే ఉద్దేశంతో శ్రీ అధికారి పూనుకోకపోయాడు. "తాష్కెంట్‌లో 1920 అక్టోబరు 17 న ఎం. ఎన్. రాయ్, తదితరులచే పార్టీ స్థాపింపబడింది" అని శ్రీ అధికారి పేర్కొన్నాడు. ఆ ఇరవై నెలలు వారి పాత్ర ప్రాధాన్యం ఎంతటిది? ఈ ప్రశ్నలకు శ్రీ అధికారి సమాధానం దాదాపుగా మౌనమే.

మాజీ కమ్యూనిస్టుకు ఎక్కమ్యూనిస్టు న్యాయం చేకూర్చడం. భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడుగా రాయ్ పాత్రను అవగాహనచేసుకోడానికి తాను పాఠకుడికి హెచ్చరిక చేసినట్టుగా వారించిన "కమ్యూనిజం అండ్ నేషనలిజం ఇన్ ఇండియా" (ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్— మద్రాసు. 6 రు. 85) విడిగా తదనవసరమైన పరిశోధక గ్రంథం. ఆ గ్రంథం ఉపశీర్షిక "ఎం. ఎన్. రాయ్ అండ్ కమ్యూనిస్ట్ పాలిటిక్స్ 1920—1939" దీన్నిబట్టి ఈ గ్రంథం ప్రధానంగా రాయ్‌ని గురించే అని స్పష్టమవుతుంది. ఈ గ్రంథంలో జరిగిన పరిశోధన విస్తారం, ప్రొఫెసర్ హైర్‌కాక్స్ పరిశీలించిన గ్రంథాలు, పత్రికలు, ప్రమాణ పత్రాలు; వీటి పటిక 25 పుటలను ఆక్రమిస్తున్నది మన కాకి. డ. తెలారిలో మహా భారతదేశం మొత్తంలో రాయ్ అనుచరులను ఎతదరెందరినో గ్రంథకర్త ఇంటర్వ్యూ చేశాడు.

గ్రంథకర్త తన విస్తార, మౌలిక పరిశోధన ఆధారంగా శ్రీ అధికారివంటి కమ్యూనిస్టులు ఇందాకా రాస్తి. రాయ్‌ని తెలివడంలో కమ్యూనిస్టులతో పోటీపడే జాతీయవాదుల బంగారాన్ని బయటపెట్టాడు. "1920 ప్రాంతాలలో రాయ్ కార్యకలాపాలను గురించి ఎంత రెంత వ్రాసినా, వాడు ఆయనను అవమానం చేయకోవ్వారని నేను చెప్పగలను. 1930 ప్రాంతాలు. అటు భారత జాతీయోద్యమంలోకాని, ఇటు కార్మికోద్యమంలో కాని రాయ్ పాత్రను పరిగా తెలియచెప్పినవారు లేరు. భారత స్వాతంత్ర్యోద్యమంలో రాయ్ వర్గాన్ని గురించి బహు తక్కువగా మాత్రమే ప్రస్తావిస్తున్నారు. దీనికి కారణం ద్వితీయ ప్రపంచయుద్ధంలో బ్రిటిషువారిని రాయ్ సమర్థించడమే. ఆయన తన్ను జాతీయవాదులకు మనస్కరించడ లేదు" అని రచయిత పేర్కొన్నాడు.

1940—30 మధ్య కాలంలో రాయ్ ఆలోచనను గురించి రచనలనుగురించి అపార్థాలతో లెనిన్‌తనకు హైర్ కాక్స్ ఎంతో కొత్త బోధన్నా అందించాడు. కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ తొలిదశలో రాయ్ ఆయన అనుచరుల ప్రభావం కార్మిక సంఘాల ఐక్యతకై భారత జాతీయోద్యమంలో రాయ్‌వర్గం కార్యకలాపాలు, జాతీయ సంస్థలో వుంటూనే కాంగ్రెస్‌ను సమూలంగా మార్చడానికి రాయ్ ప్రయత్నం; వీటిని గురించి గ్రంథకర్త విపులంగా వ్రాశాడు.

రష్యా, చైనా, ఇండియాలలో రాయ్ విప్లవుడైనట్లు పైకికనిపించినా, ఆయన అలోచనల ప్రభావం ప్రపంచ కమ్యూనిజం పైన, భారత జాతీయవాదం పైన విశేషంగా కలదని రచయిత స్పష్టంగా డబ్బాచేశాడు. 1920—38 సంవత్సరాల మధ్య రాయ్ జీవితానికి, ఆయన చింతనకు, కృషికి సంబంధించిన ఉత్తమపరిశీలనగా ఈయన రచనను ఎన్నవచ్చు.

డాక్టర్ జి.పి. భట్టాచార్య వ్రాసిన "ఎవల్యూషన్ ఆఫ్ పొలిటికల్ థింకర్ ఆఫ్ ఎం.ఎన్. రాయ్" (మనీషా అపోనియేట్స్. 7.ది లేక్ ప్లేస్ కలకత్తా. 29. వెల రు. 35) మరొక తీరులో సాగింది. ప్రథమ భాగం. మార్క్సిస్టుగా రాయ్‌ని పంక్తిస్తూంగా వారికి లింకగా, ద్వితీయ భాగం మానవతావాదిగా రాయ్ ప్రాధాన్యాన్ని విపులంగా వర్ణిస్తున్నది.

వ్యక్తిగా రాయ్ కంటె ఆలోచనపరుడుగా రాయ్ ఎల్లా డాక్టర్ భట్టాచార్యకి గౌరవం అధికమన్నట్టు కనబడుతుంది. అలా ఆలోచనపరుడైన రాయ్‌ని కూడా గుడ్డిగా రచయిత అభినందించ లేదు. రాయ్ నవ్య మానవతావాదంలో బాదరాయణం తక్కువైన అంశాలు, పరస్పర విరుద్ధ ప్రస్తావనలు కూడా కొన్ని వున్నట్టు గ్రంథకర్త కనిపెడతాడు. వీటన్నిటిని ఆయన వివేచనం చేశాడు. ఆయనతో పూర్తిగా, లేదా, ఎంతో కొంత భేదించేవాడు సయితం ఆయన పాండిత్య విస్తృతిని, వాద బలాన్ని, విషయ విశ్లేషణ పటిమను మెచ్చుకొనక తప్పదు.

రాయ్‌ని గురించి డాక్టర్ భట్టాచార్య ఇలా అంటున్నాడు: స్వేచ్ఛాయుతమైన, ఏకదేశాత్మకమైన చింతన ఆధారంగా భారత దేశంలో పెట్టుబడి ఉద్యమాన్ని పెంపొందించడం రాయ్ ప్రతిపాదించిన విశిష్టతగా పేర్కొనాలి భారత ప్రాచీన సంస్కృతిని ఎట్టి ధాందవత్వం లేకుండా, ఆలోచన రేకెత్తించేలా విధంగా పరిశీలించి, దానికి విలువ తట్టడం రాయ్ ప్రత్యేకత, కొద్దిమంది మేధావులలోనే కావచ్చు కాని, వారిలో రాయ్ భావవిప్లవాన్ని తెచ్చాడు. ఆయన ఏ విధమైన మతక లేని నాస్తికుడు, రాజకీయవాదిగా కాక, భావవిప్లవ సాధకుడుగా రాయ్ చిరస్మరణీయుడుగా మిగలగలడు."

ఇది సామాన్యవిషయం కాదుగదా? మానవాళి తన లోపం, మానవ సమాజంలోను మార్పులన్నీకొద్దిమంది మేధావులతోనే ప్రారంభమౌతాయి, కనుక రాయ్ చింతన మరొక గొప్ప మార్పుకు దారితీయవచ్చు. ఇప్పుడీప్పుడే రాయ్ చింతన, రాయ్ నవ మానవతావాదతత్వం అంతర్జాతీయంగా గుర్తింపుకు వస్తున్నదని డాక్టర్ భట్టాచార్య స్వయంగా ప్రాస్తావించాడు. ప్రొఫెసర్ హైర్‌కాక్స్, డాక్టర్ భట్టాచార్య కొత్త గ్రంథాలే ఇందుకు తార్కాణాలు.

రాయ్ జీవితంనల్లనల్లనల్ల

# బీహార్‌లో మూడుగా చీలిన సోషలిస్టు పార్టీ

## కర్పూరీ ఠాకూర్‌చే కొత్త పార్టీ ఏర్పాటు

పాట్నా, మే 19— శ్రీ కర్పూరీ ఠాకూర్ నిన్న కొత్త పార్టీని ఏర్పాటు చేయడంతో బీహార్‌లో సోషలిస్టు పార్టీ మూడుగా చీలిపోయింది.

పాత ప్రజాసోషలిస్టు పార్టీ, పాత సంయుక్త సోషలిస్టుపార్టీకి చెందినవారిలో మెజారిటీ వర్గీయులు ఒక పార్టీగా, రెండు సోషలిస్టు పార్టీలో శ్రీ ఠాకూర్, శ్రీనూరాన్ నారాయణ్‌సింగ్ అనుయాయులు వున్నారు. ఈ వర్గంపేరు సమతావాద్ బిహార్‌వాది సోషలిస్టుపార్టీ అని పేరుపెట్టడం శ్రీరాజనారాయణ్ అనుయాయులు ఏర్పాటుచేసిన సోషలిస్టు పార్టీ (లోహియా అనుయాయులు).

అసెంబ్లీలో 34 మంది సోషలిస్టుపార్టీలో 16 మంది తనతో వున్నారని శ్రీ ఠాకూర్ చెప్పారు. తమ సోషలిస్టు పార్టీలో 15 మంది వున్నారని శ్రీ భోలా ప్రసాద్‌సింగ్ చెబుతున్నాడు.

కొత్తపార్టీ కార్యవర్గాన్ని త్వరలో ఎన్నుకొనగలమని శ్రీ ఠాకూర్ చెప్పాడు.

# పోలీసుతో ఘర్షణలో ఉగ్రవాది మృతి

## ఖమ్మం జిల్లాలోని అడవులలో

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, మే 19— ఖమ్మం జిల్లాలోని బూట్లంపాడు అడవులలో నేటి తెల్లవారుఝామున పోలీసులకు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన కాల్పులలో ఒక ఉగ్రవాది మృతిచెందినట్లు ఈ మధ్యాహ్నం పోలీసు ప్రధానకార్యాలయానికి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

పోలీసులతో తలపడిన మిగతా ముగ్గురు ఉగ్రవాదులు దట్టమైన అడవులలోకి పారిపోయినట్లు ఆ వర్తమానంలో పేర్కొన్నారు.

మృతులనుండి నాటు తుపాకులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

మృతుని పేరు వివరాలు ఇంకా నిర్ధారణ కాలేదని ఆ వర్తమానంలో పేర్కొన్నారు.

# "గగనపరిధిని ఉల్లంఘించిన పాక్ విమానాలను కూల్చివేయండి"

## యుద్ధ విరమణ శ్రేణి పొడవునాగల భారత సేనలకు ప్రభుత్వం ఉత్తర్వు: లోకసభలో వెల్లడి

### కాశ్మీర్ రంగంలో మార్చి 16 వ తేదీన పాకిస్తాన్ హెలికాప్టర్ మన గగనపరిధిని అతిక్రమించినట్టు ప్రకటన

న్యూఢిల్లీ, మే 19—

పాకిస్తాన్ విమానాలు భారత గగనపరిధిని అతిక్రమించిన పక్షంలో వాటిని కూల్చివేయవలసిందిగా యుద్ధవిరమణ శ్రేణిలోగల సైనికులకు ఆదేశాలు జారీచేసినట్టు రక్షణోత్పత్తి శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ తంబూలాల్ బందోడ్కర్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ మార్చి 16 వ తేదీన కాశ్మీర్ రంగంలో పాకిస్తాన్ హెలికాప్టర్ భారత గగన పరిధిని ఉల్లంఘించినట్లు అంగీకరించారు.

గగనపరిధి ఉల్లంఘనలను నిరోధించడానికి మామూలుగా ముందు జాగ్రత్త చర్యలు గైకొనడం మాత్రమే కాక, గగన పరిధిని ఉల్లంఘించిన విమానాలను కూల్చివేయవలసిందిగా కూడా ఉత్తర్వులు జారీ చేసినట్లు శ్రీ శుక్లా తెలియజేశారు.

"యుద్ధ విరమణ శ్రేణి వెంటవున్న భారత సేనలకు ఉత్తర్వులను జారీచేయడంలో అస్పష్టత ఏమీ లేదు. భారత గగన పరిధిని పాకిస్తాన్ విమానాలు ఉల్లంఘించినట్టు స్పష్టమైన పక్షంలో వాటిని కూల్చివేయవలసిందిగా ఆదేశాలు జారీచేశాము. భారత సేనలు అవసరమైన చర్యలు తీసుకొనగలవు. అని శ్రీ శుక్లా స్పష్టంచేశారు.

మార్చి 16వ తేదీ తరువాత కాశ్మీర్‌లో గగన పరిధి ఉల్లంఘన జరగలేదని శ్రీ శుక్లా చెప్పారు. అయితే రాజౌరీ, పంజాబ్ ఇతర ప్రాంతాలలో పాకిస్తాన్ విమానాలు వాస్తవానికి గగన పరిధిని ఉల్లంఘించినట్టు శ్రీ శుక్లా తెలియజేశారు.

మార్చి 16వ తేదీన పాకిస్తాన్ హెలికాప్టర్ మన భూభాగంలోకి వందగజాలు చొచ్చుకొని వచ్చినట్టు శ్రీ ఎ. వి. బాజ్‌పాయ్ ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

ఈ ఒక్క సంఘటనతో ఇరుపక్షాలు కొనసాగించుకొని వస్తున్న కాల్పుల విరమణ ఒప్పందం మరొక ప్రశ్నకు శ్రీ శుక్లా బదులు చెప్పారు.

## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో సేనల కేంద్రీకరణ

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో పాకిస్తాన్ సేనలను కేంద్రీకరిస్తున్నట్లు 18 నుంచి 40 ఎళ్ళ వయస్సు లోపుగలవారిని రెండు వందల మందిని పృథ్వీ దళంలో చేర్చి సైనిక శిక్షణ గావింపబడుతున్నట్టు ఒక వార్తాపత్రికలో వచ్చిన వార్త ప్రభుత్వం దృష్టికి వచ్చిందని ఒక సప్లిమెంటరీ ప్రశ్నకు శ్రీ శుక్లా బదులు చెప్పారు.

మన రక్షణ సన్నద్ధతను సమీక్షించే ఉద్దేశం పాకిస్తాన్‌లోని పరిణామాలను పరిగణనలోకి తీసుకొనగలమని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ సేనలు గూఢచారి దళాలు, భారత భూభాగంలోకి అక్రమంగా చొచ్చుకొని రావడం, గగన పరిధిని ఉల్లంఘించడం వంటి దళాలను కొనసాగిస్తున్నట్లు శ్రీ శుక్లా పేర్కొన్నారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో పారామిలిటరీ దళాలలో అమెరికా కార్యకలాపాలు వున్నట్టు సమాచారం ఏమీ లేదని ఆయన అన్నారు.

## కలకత్తా, ఢాకాల మధ్య విమానం ఛార్జీ

కలకత్తా, ఢాకాల మధ్య విమాన ప్రయాణానికి ఛార్జీ తగ్గించవలసిందిగా ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్సిట్‌ను కోరడానికి తనతో చేరవలసిందిగా బంగ్లాదేశ్ పైమానిక సంస్థ ఇండియన్ ఎయిర్‌లైన్స్‌ను కోరినట్టు వచ్చిన వార్తలను పౌర విమానయాన శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ అండించారు.

## సైగాన్‌లో ఇండియా వ్యతిరేక ప్రదర్శనలు

గత జనవరి 11, 12 తేదీలలో సైగాన్‌లోని భారతీయ ప్రతినిధివర్గం కార్యాలయం ముందు ఇండియా వ్యతిరేక ప్రదర్శనల సందర్భంగా అసాంఘికమైన సంఘటనలు జరగడంవల్ల దక్షిణ వియత్నాం అధికారి విచారం వెలిబుచ్చినట్లు విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలో భారతీయ సిబ్బంది భద్రతను తగు చర్యలు గైకొనవలసిందిగా దక్షిణ వియత్నాం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు డాక్టర్ భాయి మహావీర్ ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

## ఐ. సి. ఎస్. ఆఫీసర్ల ప్రత్యేక హక్కుల రద్దు

ఐ. సి. ఎస్. ఆఫీసర్ల ప్రత్యేక హక్కుల రద్దుకు సంబంధించిన ముసాయిదా బిల్లును కేంద్ర మంత్రివర్గం ఆమోదించినదని హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ రామేశ్వర్ ఠాకూర్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

ప్రజలకు, పభుత్వ హామీలను ప్రభుత్వం నెరవేర్చడం లేదన్న శ్రీ భూపేష్ గుప్తా ఆరోపణకు మంత్రి సమాధానమిస్తూ ఐ.సి.ఎస్. ఆఫీసర్ ప్రత్యేక హక్కుల రద్దుకు ఉద్దేశించిన బిల్లును ప్రస్తుత సమావేశంలోనే ప్రతిపాదించాలన్నది ప్రభుత్వం ఉద్దేశం అన్నారు.

## బంగ్లాదేశ్‌తో ఇండియా ప్రత్యేక సంబంధాలు

బంగ్లాదేశ్‌తో ఇండియాకు ప్రత్యేక సంబంధాలుకలవని, మనకు ఒక రూపొందాన్న, దాన్ని బంగ్లాదేశ్‌తో పంచుకోనడానికి సిద్ధంగా వున్నామని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు చెప్పారు

దేశంలోనే అహార పరిస్థితి క్లిష్టంగా వున్న తరుణంలో బంగ్లాదేశ్‌కు ఆహార పదార్థాలు సరఫరా చేయడంలో ఇచ్చిన హామీలను పునఃపరిశీలించడం అవసరం కాదా? అని శ్రీ మోహన్ ప్రశ్నించగా మంత్రి పైవిధంగా సమాధానం చెప్పారు.

## శ్రీ డి. ఎస్. చౌదరి

అనంతపురం, మే 19— కళ్యాణదుర్గ సహకార సంఘ అధ్యక్షుడుగా శ్రీ డి. ఎస్. చౌదరి మొన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఇటీవల ఎన్నికలలో దర్శనమిచ్చిన విమోచనోద్యమం నుంచి శ్రీ డి. వి. చౌదరి అనేక ఓట్లు కైవసం చేసుకోవడం వల్ల ఈ పోటీ ఏర్పడింది.

# చైనాతో ఇండియా సంబంధ బాంధవ్యాలు

## మెరుగుపడాలన్నదే ప్రభుత్వ విధానమని రాజ్యసభలో శ్రీ స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 19—

చైనాతో మామూలు సంబంధాలు నెలకొల్పుకొనాలన్నదే ప్రభుత్వ విధానమని. అయితే ఇప్పటివరకు పీకింగ్‌నుంచి తగిన ప్రోత్సాహకర సూచన లేదని విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ లోకనాథమిశ్రా అడిగిన ప్రశ్నకు శ్రీ స్వర్ణసింగ్ సమాధానం చెబుతూ పీకింగ్ వర్యటించిన తరువాత అమెరికా పెనెట్టు చెప్పిన అంశాలను ప్రభుత్వం గమనించినదని అన్నారు. చైనా వైఖరిని కూడా ప్రభుత్వం గమనిస్తూనే వున్నదని ఆయన చెప్పారు.

పీకింగ్‌లో భారత దౌత్య కార్యాలయం హోదాను ఏకపక్షంగా పెంచాలన్న విద్యాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకున్నదా? అని శ్రీ ప్రణబ్‌కుమార్ ముఖర్జీ ప్రశ్నించగా "అలా విన్నయించినప్పుడు ఆ విషయం సభకు తెలియజేస్తాను"అని విదేశాంగమంత్రి బదులు చెప్పారు.

పెక్కు దేశాల రాజధానులలో భారతీయ రాయబారులు చైనా దౌత్య కార్యాలయాలు అనేవేళతో తర్కించి అనుపుకున్నట్టు శ్రీ హెచ్. డి. మాలవీయా ప్రశ్నకు మంత్రి బదులుచెప్పారు.

పీకింగ్‌లో భారతీయ దౌత్య కార్యాలయం ప్రతిపత్తిని రాయబారుల స్థాయి పెంచాలని సంకల్పించినట్టు చైనాకు ఇండియా సూచించినదా? అని ప్రశ్నించగా "ఇటీవల చెప్పలేదు" అని మంత్రి బదులు చెప్పారు.

ఢిల్లీలో చాలాకాలంగా చైనా "బ్యాడీ ఎఫైర్స్" లేకపోవడం ఢిల్లీలోని తమ దౌత్య కార్యాలయం హోదాను చైనా తగ్గించినట్లు కాదా? అని శ్రీవర్, ఎ.ఎ. మిశ్రా ప్రశ్నించగా, ఢిల్లీలో చైనా దౌత్య కార్యాలయంలో "అక్టింగ్ బ్యాడీ ఎఫైర్స్" వున్నారని, "బ్యాడీ ఎఫైర్స్" లేకపోవడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం లేదని మంత్రి చెప్పారు.

వియత్నాం సమస్యపై చైనాలో భారత ప్రభుత్వం చర్చలు జరపగలదా? అలా సంభవణలు జరుపుతూ వుంటే రెండుదేశాల మధ్య వైమానికసంబంధాలు నెలకొల్పుకొనగలానికి తోడ్పడగలదు కదా? అని శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ ప్రశ్నించారు.

వియత్నాం సమస్యపై చైనాతో సంభాషణలు జరపడం ప్రయోజనకరమో కాదో తనకు తెలియదని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు. చైనాకు ఉత్తర వియత్నాం పొరుగుదేశమని, ఉత్తర వియత్నాం ప్రజల విమోచన స్వాతంత్ర్యం పోరాటాన్ని చైనా బలపరుస్తున్నదని ఆయన అన్నారు.

వియత్నాం సమస్యపై చైనాతో చర్చలు జరపడం రెండు దేశాలమధ్య సంబంధాలు మెరుగుపడడానికి తోడ్పడగలదని చెప్పడం కష్టమని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

## శాంతి మండలంగా హిందూ మహాసముద్రం

హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగాను, అణ్వస్త్ర వ్యాప్తి మండలంగాను వుంచడానికి, హిందూ మహాసముద్రం ప్రాంతం రాజ్యాల సమావేశం జరగాలన్న ప్రతిపాదనకు ఇండియా సుముఖంగా వున్నదని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

శ్రీ మాలవీయా ప్రశ్నకు సమాధానం చెబుతూ, అలాంటి సమావేశం జరగడానికి ముందు చాలా తర్కాలు గైకొనవలసివుంటుందని ఆయన వివరించారు.

హిందూ మహాసముద్ర ప్రాంతం శాంతి మండలంగా వుండడానికి ఆ ప్రాంతం రాజ్యాల అధికార లేదా అనధికార సమావేశం జరగాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం కలపరచగలదా? అని శ్రీ మాలవీయ ప్రశ్నించారు.

అనధికార పద్ధతుల్లో ప్రయోజనం వుండగలదని తాను భావించడం లేదని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

## అగ్నేయాసియా దేశాలలోని భారతరాయబారుల సమావేశం

అగ్నేయాసియా దేశాలలోని భారతీయరాయబారులు ఇటీవల సమావేశమైనప్పుడు ఈ ప్రాంతంపట్ల అగ్రరాజ్యాల విధానం గురించి ప్రధానంగా చర్చించినట్లు శ్రీ ఎం. జె. మెహతా అడిగిన ప్రశ్నకు మంత్రి బదులు చెప్పారు.

హిందూ మహా సముద్రంలో పరిస్థితి, ఈ ప్రాంతంలోగల స్వాతంత్ర్యాన్ని, పార్శ్వ భౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడడానికి అంతర్జాతీయ ఒప్పందం జరగడానికిగల అవకాశాలను గురించి కూడా ఆ సమావేశంలో చర్చించినట్లు శ్రీ స్వర్ణ సింగ్ తెలియజేశారు.

ఆ ప్రాంతంలో సమతుల్యతనుగురించి చర్చించారా? దీనిపై ఏదైనా ప్రతిపాదన వచ్చిందా? అని శ్రీ మెహతా ప్రశ్నించగా "లేదు" అని మంత్రి బదులు చెప్పారు.

ఆ ప్రాంతంలో విదేశాల ఆధిక్య సంబంధాలనుబట్టి సంయోగ చేయడం అత్యంత ప్రధానమైనదిగా ప్రభుత్వం భావిస్తున్నట్లు శ్రీ దాబూ భాయి చావడు ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

# "శ్రీ బాజ్‌పాయ్ బ్రహ్మచారిగా ఎందుకుఉన్నారు?"

న్యూఢిల్లీ, మే 19— జనసంఘ నాయకుడు శ్రీ ఎ. వి. బాజ్‌పాయ్ బ్రహ్మచారిగా ఉండడానికి ఎందుకు నిశ్చయించుకొన్నారన్నదానిపై నేడు లోకసభలో స్పీకర్, ఒక మంత్రిల మధ్య సంభాషణ జరిగింది.

పోటాపోటీగా అశక్తి కలిగిన వారి కథనం పై విపక్షాలవారిలో ఎందుకు చెడ్డుకొనడం లేదని శ్రీ బాజ్‌పాయ్ ప్రశ్నించినప్పుడు. అందుకే అయన వివాహం చేసుకోలేదని మంత్రిగారి వ్యాఖ్యానించినట్టు విన్పించింది.

నీవు బ్రహ్మచారిగా వుండాలని ఎందుకు నిశ్చయించుకొన్నావో ఇప్పుడు అర్థమైంది. దానికంటే నీవు భయపడుతున్నావు" అని స్పీకర్ అనడంతోనే సభలో నవ్వులు విరిసాయి.

# రాష్ట్రంలో నీటి కరవు తీవ్రత

## సంజీవయ్య చితాభస్మం నిమజ్జన కార్యక్రమం ఏలూరువద్ద వాయిదా

("ఆంధ్రజ్యోతి" వ్రతినిధి)

హైదరాబాద్, మే 19 — కీర్తిశేషులు సంజీవయ్య చితాభస్మం కలిపేందుకు కూడా ఏరులేని పరిస్థితి ఏర్పడింది.

ఏలూరువద్ద కృష్ణా-గోదావరి జలాల సంగమంవద్ద తగినంత నీరు లేకపోవడం వల్ల, దేవాదాయశాఖ మంత్రి శ్రీ నిహెచ్. వి. సి. మూర్తిరాజు నిర్వహించవలసిన అస్థినిమజ్జన కార్యక్రమం రద్దుఅయిందని గాంధీభవన్ నుంచి నేడొక ప్రకటన వెలువడింది.

ఏలూరువద్ద నిర్వహించవలసిన అస్థినిమజ్జన కార్యక్రమాన్ని శ్రీ మూర్తిరాజు, రాష్ట్ర మంత్రివర్గ గోదావరిలో 21వ తేదీన నిర్వహిస్తారు.

అలోజ అక్కడ, సంజీవయ్య చితాభస్మాన్ని విద్యాశాఖమంత్రి శ్రీ భక్తం శ్రీరామమూర్తి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

# 21 దేశాలతో దౌత్యసంబంధాలు

## రాయబారి స్థాయిలో లేవని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, మే 18— భారతదేశానికి 21 దేశాలతో రాయబారి స్థాయిలో దౌత్య సంబంధాలు లేవని దేశాలు ఇవి: పాకిస్తాన్, దక్షిణ ఆఫ్రికా, పోర్చుగల్, ఇజ్రాయెల్, మొజాంబిక్, రిపబ్లిక్ గ్వాటిమాలా, హైతీ, హండూరాస్, ఎల్ సాల్వాడర్, నైజీరియా, లైబీరియా, గినియా, పెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, కామారినో, ఉత్తరకొరియా, దక్షిణకొరియా, ఉత్తర వియత్నాం, తూర్పు జర్మనీ, అండోరా, మొనాకో.

# వరిహేమ్ రోజుపాటు సాగిన ప్రధానోపాధ్యాయుల అంతర్జాతీయోద్యమం

సంద సంఖ్యలో ఆరెస్టు అయిన మొత్తం 1020 మంది టీచర్లను విడుదలచేయవలసిందిగా మద్రాసు వార్త.

# రష్యన్ రాయబారితో ప్రెసిడెంట్ నిక్సన్ చర్చలు

వాషింగటన్, మే 19—

ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న సోవియెట్ రాయబారి అనతోలి డాబ్రినిన్‌తో మాస్కోలో సోవియెట్ నాయకులతో శిఖరాగ్ర సమావేశం గురించి గంటసేపు చర్చించారు.

ఈ సమావేశం కాంప్ డేవిడ్‌లో జరిగింది. ప్రెసిడెంట్ నిక్సన్ సోవియెట్ రాయబారి సంప్రతింపులలో ప్రెసిడెంట్ సహాయకుడు హెన్రీ కిసింజర్ కూడా పాల్గొన్నారు.

సోవియెట్ రాయబారి నిన్ననే వాషింగ్టన్ నుంచి మాస్కో వెళ్ళారు.

## మాస్కో శిఖరాగ్ర సమావేశంలో చర్చనీయాంశాలు

మాస్కోలో సోవియెట్ నాయకులతో ప్రెసిడెంట్ నిక్సన్ జరిపే సంప్రతింపులలో వాణిజ్యం, ఆర్థిక సమస్యలపై ఒప్పందాలు కుదరవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

మాస్కోలో చర్చించవలసిన అంశాలను గురించి ప్రెసిడెంట్ నిక్సన్ తన ప్రత్యేక సలహాదారు డాక్టర్ కిసింజర్‌తో కాంప్ డేవిడ్‌లో రహస్య సమాలోచనలు కొనసాగిస్తున్నారు.

వాషింగ్టన్‌లో అమెరికా వాణిజ్య మంత్రి పీటర్సన్ సోవియెట్ ప్రతినిధివర్గంలో వారం రోజులుగా సాగిస్తున్న సంప్రతింపులు నిన్న ముగిశాయి. ఉభయ దేశాల మధ్య వాణిజ్య సంబంధం పెంపొందడంకు ఈ చర్చలు గణనీయంగా దోహదంచేసినట్లు అమెరికా వాణిజ్య శాఖ మంత్రి అన్నారు.

ప్రెసిడెంట్ నిక్సన్ మాస్కో సందర్శన పరిణామంగా కొన్ని పత్రికాలు చేకూరవచ్చునని సెనెటర్ జార్జ్ గ్రాంథ్ అన్నారు

